# సన్నగా... సన్న సన్నగా...

సాయంకాలం. చల్లని పిల్లగాలులు మెల్లగా వీస్తున్న వేళ. అస్తమయభానుడి లేత బంగారు కిరణాలు చెట్ల చివుళ్ళకు స్వర్ణవర్ణాన్ని ఆపాదిస్తున్నవేళ. చెట్లపైన పక్షుల కిలకిలా రావాలు చెవులకు ఇంపుగా విన్పిస్తున్నాయి.

పార్కంతా సందడిగా ఉంది. పిల్లలు ఉయ్యాలలూగుతున్నారు. మరికొందరు జారుడుబల్లలు జారుతున్నారు. "నేను ముందంటే... నేను ముందంటూ" పోట్లాటలకు దిగుతున్నారు. వాళ్ళ అల్లరి చూసేవాళ్ళకి ముచ్చటగొలుపుతోంది. సాయంకాలపు వ్యాహ్యాళికి వచ్చిన కొందరు దంపతులు అటూయిటూ నడుస్తున్నారు కబుర్లాడుకుంటూ. మరికొందరైతే మరీ దగ్గరగా ఒకరిలో ఒకరు ఒదిగిపోతున్నట్టుగా చేతులు కలుపుకొని మరీ నడుస్తున్నారు. ఇక ప్రేమికుల సంగతి చెప్పేదేముంది? గుసగుసల సంగీతాల సవ్వడులు విన్పిస్తూనే ఉన్నాయి.

ఆ వాతావరణమంతా ఏదో మత్తుగా... గమ్మత్తుగా ఉంది.



అంత సందడిలోనూ తనకేమీ పట్టనట్టుగా, ఒంటరిగా ఓ చెట్టు క్రింద తివాసీలా ఉన్న పచ్చికమీద వెల్లకిలాపడుకొని ఆలోచనా సంద్రంలో మునిగిపోయాడు రామచంద్ర. ఆకాశంవంక తదేకంగా చూస్తున్న అతగాణ్ణి చూస్తే... ఆకాశంలో సాగిపోతున్న మేఘాలసోయగాలను కనులతో కాక మనసుతో ఆస్వాదిస్తున్నవాడిలా ఉన్నాడు.

కానీ అది ఎంత మాత్రమూ నిజంకాదు. అసలా పరిసరాల స్వరూపాలనేమీ పట్టించుకొనే పరిస్థితిలో అతడు లేడు. మెత్తటి పరుపులాంటి పచ్చిక కూడా ముళ్ళలా ఉంది అతడికి. వీచే చల్లటిగాలి వెచ్చగా, గాళుపులా అన్పిస్తోంది. కారణం... అతగాడినో సమస్య పట్టిపీడిస్తోంది కొన్నాళ్ళుగా. అది ఈ మధ్య మరికాస్త ఎక్కువై మనసును పట్టిన దయ్యమై వేధిస్తోంది. అది... అతని భార్యను గురించిన సమస్య.

పెళ్ళినాటికే ఒక మోస్తరు లావుగా ఉన్న ఆమె యిద్దరు బిడ్డల తల్లయ్యేసరికి మరికాస్త లావయ్యింది. ఆపై మేమిద్దరం... మాకిద్దరు అన్న చందంగా చేయించుకున్న కుటుంబనియంత్రణ శస్త్రచికిత్స అనంతరం యింకొంత లావయ్యింది. అదే అతడి పాలిట శాపమయింది. ఇద్దరూ కలిసి బయటకు రావాలంటే ఏకాంచెమూ మనసొప్పడం లేదు అతడికి. రోడ్డుపై వెళ్తుంటే ఎవరైనా వాళ్ళని పట్టించుకుంటున్నారో లేదో గానీ అతడికి మాత్రం అందరూ తమ వంకే చూస్తున్నట్టు... హేళనగా నవ్వుతున్నట్టు అన్పిస్తోంది. అందుకే ఆ కార్యక్రమానికి పూర్తిగా స్వస్తి వాచకం పలికాడు. అయినా అప్పుడప్పుడూ కలిసి బయటకు వెళ్ళడమూ తప్పడం లేదు.

మొగుడు కొట్టినందుకుకాదు, తోడికోడలు నవ్వినందుకన్నట్టుంది అతడి పరిస్థితి. ఈ మధ్య మరీ ఎక్కువగా ఎదురవుతున్నాయి అలాంటి సంఘటనలు. విజయదశమిపూట పర్వదినం గదా అని అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి వెళ్ళారు రామచంద్ర దంపతులు. అక్కడ తారసపడ్డారు వాళ్ళకి విశ్వపతి, వాళ్ళావిడ గంగాభవానీ. రామచంద్ర, విశ్వపతి చిన్ననాటి స్నేహితులు. ఆప్యాయంగా పలకరించాడు రామచంద్ర మిత్రుణ్ణి. అదేమీ పట్టనట్టు ఏదో ఎనిమిదో వింతను చూస్తున్నట్టు ఇంతింత కళ్ళు చేసుకొని "మీ ఆవిడేంటిరా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రితో పోటీ పడుతోంది" అన్నాడు. నషాలాని కంటింది కోపం రామచంద్రానికి. "చాన్నాళ్ళకి కన్పడ్డాడు కదా అని పలకరిస్తే వెధవ కూతలు కూస్తాడా. అక్కడికి వాళ్ళావిడేదో సన్నగా... నాజూగ్గా ఉన్నట్టు వెధవ సెటైరూ వాడూను" అంటూ ఉడుక్కున్నాడు. "వెళ్ళొస్తాం అన్నయ్యగారూ..." అంటూ భార్య ముందు కదుగు వేయకపోతే నాలుగూ దులిపేద్దామనే నిర్ణయానికి వచ్చేసాడు.

ఆ సంఘటన మనసులోంచి పోనేలేదు, వదినగారి కూతురి పెళ్ళికి వెళ్ళవలసి వచ్చింది. తప్పదుకదా మరి కలిసి వెళ్ళడం. అక్కడో మలపత్రాష్టుడు తారసపడ్డాడు. భార్యకి మేనత్తకొడుకో, మేనమామ కొడుకోనట. "ఏమిటే మరదలా... మీ ఆయన ఎంత సంపాదనాపరుడయితే మాత్రం అంతా నువ్వే తినేయాలా. పాపం మీ ఆయనకేమన్నా మిగులుస్తున్నావాలేదా! ఇంకానయం. మీ అమ్మ పోరుపడలేక నిన్ను చేసుకుందామనుకున్నాను కూడా" అంటూ పెద్దగా నవ్వాడు. గాడిద ఓండ్రపెడుతున్నట్టు... వెధవ... గొప్పజోకు పేల్చాననుకున్నాడుగాను. మెడపట్టి కొరకాలి వెధవని..." అనుకున్నాడు. అంతపనీ చేసేవాడే "పో బావా... నువ్వు మరీనూ..." అంటూ భార్య నవ్వడంతో

ఏమనలేక మిన్నకుండిపోయాడు.

ఇలాంటి సంఘటనలే ఇద్దరిమధ్యనా దూరాన్ని పెంచుతున్నాయి. అతడిలో అసహనాన్ని, ఆమె పట్ల కోపాన్ని ప్రజ్వరిల్లజేస్తున్నాయి. ఒకటి మరచిపోదామనుకునేసరికి మరొకటి తగులుతోంది ఎదుర్రాయిలా. అలాంటిదే మరొక సంఘటన క్రిందటి రోజే ఎదురుపడింది. దాని గురించే ఈ రోజు పార్కులో యిలా ఆలోచనాసాగరంలో మునిగితేలడం. నిన్నటి సంఘటనే అతని కళ్ళముందు కదులుతోంది.

నిన్నటి రోజున ఆఫీసరు కూతురు పుట్టిన రోజు. అందర్నీ కుటుంబసమేతంగా ఆహ్వానించాడు. తప్పనిసరిగా రామచంద్ర కూడా భార్యా సహితుడై రావడం జరిగింది. రిసెప్షన్‌లోనే ఎదురయ్యాడు ఆఫీసరు. ఇద్దరూ నమస్కరించారు ఆయనకి. ఎప్పుడో చూసిన వ్యక్తిని జ్ఞప్తికి తెచ్చుకుంటున్నట్టు రామచంద్ర భార్యవంక చూస్తూ "అరె... అమ్మడూ నువ్వట్రా. నువ్వేనా ఎప్పుడో పెళ్ళిలో చూసాను. అప్పుడు బాగానే ఉన్నావు. ఇప్పుడిలా యింతలావై పోయావేంట్రా..." అన్నాడు ఎంతో చనువున్నవాడిలా. ఆ మాటలతో ఫంక్షన్‌కి వచ్చిన వాళ్ళకళ్ళన్నీ ఒక్కసారిగా రామచంద్ర పక్కనే నిల్చున్న ఆమెపై కేంద్రీకృతమయ్యాయి. నవ్వులు వెల్లువలయ్యాయి. కొందరు సభ్యతపాటించి పైకి నవ్వకపోయినా మనసులో సానుభూతి వ్యక్తపరచకపోలేదు.

అగ్గిమీద గుగ్గిలంలా మండిపడబోయి... అంతలోనే చప్పగా చల్లారిపోయాడు. అతడు పైఆఫీసరాయె. ఎంతగా అవమానమన్పించినా అంత న్యూనతనీ మనసులోనే దిగమింగి వాళ్ళతోపాటు తనూ నవ్వేశాడు స్పోర్టివ్‌గా కనబడడం కోసం. అప్పటి నుంచీ ఆలోచనలతో సతమతమైపోతున్నాడు రామచంద్ర. 'అసలిదంతా తన తండ్రి చేసిన నిర్వాకం కదూ! ఆయన ధనదాహానికి తన వైవాహిక జీవితం బలైపోయింది. ఆయనే గనుక ఒప్పుకొనుంటే సన్నజాజిలా... వన్నెలతీగలా రత్నమాల తన జీవితంలోకి అడుగుపెట్టేది కదూ!"

## సూరిపండు

నిజానికి రత్నమాలను చేసుకోలేకపోవడానికి కారణం అతని తండ్రే. ఆ అమ్మాయి తండ్రి అనుకున్నంత కట్నకానుకలు యివ్వలేడంటూ పెదవి విరిచాడు. పెళ్ళిచూపులనాడు పెళ్ళికూతుర్ని చూడడానికి సిగ్గుపడుతున్న రామచంద్రని పిల్ల మేనమామ కాబోలు "అదేమిటోయ్ పెళ్ళికూతురులా నువ్వు సిగ్గుపడుతున్నావు" అంటూ మేలమాడేసరికి కిసుక్కున నవ్వింది ఆ పిల్ల. అప్పుడు చూశాడు ఆమెని రామచంద్ర తలెత్తి. "అబ్బ ఎంత అందంగా ఉంది? ఆ నవ్వు మరీ ముచ్చటగా ఉంది" అనుకున్నాడు. ఆ నవ్వుకే పడిపోయాడు. ఆమెనే చేసుకోవాలన్న నిర్ణయానికి వచ్చేసాడు.ససేమిరా వల్లకాదన్నాడు తండ్రి. ఆ సంబంధం అలా వదులుకోవలసి వచ్చింది. ఆ తరువాత తన స్నేహితుడు సత్యం చేసుకున్నాడు ఆమెని. పెళ్ళికి పిలిచినా పిల్ల 'ఫలానా' అని తెలిసి వెళ్ళలేదు. ఆ తరువాత వాడితో మాట్లాడడమే మానుకున్నాడు. ఎక్కడైనా కన్పించినా తప్పుకొని తిరుగుతున్నాడు. పొరపాటున రత్నమాల కన్పిస్తే గిల్టీనెస్‌తో తలవంచుకోవలసి వస్తుందేమోనన్న భయం మనసులో పీకుతూనే ఉంది చాన్నాళ్ళ వరకూ.

ఆ తరువాత కొన్నాళ్ళకి తెలిసిన వాళ్ళెవరో తెచ్చిన సంబంధాన్ని ఖాయపరిచేసాడు రామచంద్ర తండ్రి. సీతాలు కోడలుగా అడుగుపెట్టిం


ది ఆ ఇంట. సొమ్ములు దండిగానే దండుకు న్నాడు తండ్రి. కన్నకొడుకు సుఖం కన్నా కట్న కానుకలు... పెట్టుపోతలే ఎక్కువనుకున్నాడు. పాపం... ఆ తరువాత ఆయన అనుభవించిందీ లేదు, సుఖపడిందీ లేదు. కోడలు గృహప్రవేశం, అత్తమామల కాటి ప్రవేశం ఏడాదేడాది వ్యత్యా సంలో జరిగిపోయాయి.

పెళ్ళినాటికి కాస్త కళ్ళనిండుగా కన్పడే తనూవల్లరితో తన్మయతను కలిగించింది సీతా లు. అందరూ "ఈడూ జోడూ బాగానే ఉంది. పిల్ల కాస్త ఒళ్ళున్నట్టు కన్పించినా, పేర్లు కూడా బాగానే కలిశాయి సీతారాముల్లా" అంటూ మెచ్చుకోలుగా మాట్లాడడంతో నిజమేకాబోలు ననుకున్నాడు రామచంద్ర. తొందర్లోనే రత్న మాలను మనసులో నుంచి పక్కకు నెట్టేసి, ఆ స్థానాన్ని సీతాలుతో భర్తీ చేసేసాడు. మళ్ళీ యిన్నాళ్ళకు ఆమెను గుర్తు తెచ్చుకొనే పరిస్థితి వచ్చింది. పదేపదే ఆమె మనసులో మెదులు తూంటే ఇలా పార్కులో పచ్చిక మీద అడ్డంగా పడిపోయాడు ఆలోచనల ధాటికి తట్టుకోలేక. "వాణ్ణి"... ఆ ఆఫీసరు ముండాకొడుకుని చంపి పాతరెయ్యాలి" అనుకున్నాడు కసిగా. 'లేకపోతే ఎంత మాటపడితే అంతమాట అనెయ్యడమే నా... ఎంత పైఆఫీసరయితే మాత్రం... తను వాడిదగ్గర అసిస్టెంట్ ర్యాంకులో చేస్తున్నా ఆఫీసరు గ్రేడులో వాణ్ణన్న ఇంగితమయినా లేకుండా మాట్లాడుతాడా. అరే... నా పెళ్ళాం లావుగా ఉంటే వాడికొచ్చిన నష్టమేమిటో! అక్క డ కొచ్చిన వాళ్ళ పెళ్ళాలందరూ సన్నగా ఉందు గాక... ఒక్క నా యింటిదే అడ్డంగా పెరిగింది కావచ్చుగాక... అయితే మాత్రం అంతమాటం టాడా? పుట్టిన రోజంటూ పిలిచి, వచ్చిన వాళ్ళ నిలా అంటే ఏమన్నా అనుకుంటారేమోనన్న కనీస జ్ఞానమన్నా లేకుండా మాట్లాడుతాడా' మనసు సరిపెట్టుకోలేకపోతున్నాడు రామచంద్ర ఎంత ప్రయత్నించినా. ఈ సమస్యకి పరిష్కార మేమిటో అర్థంకావడంలేదు. ఆలోచిస్తున్న కొద్దీ మెదడులోని పొరలు మడతలు పడ్డం తప్ప! "ఏం చేయాలి? ఏం చేయాలి?' ఒక్కటే ప్రశ్న గుర్తు పెద్దగా ఎదిగి... అంతకు అంతై వికటాట్ట హాసం చేస్తున్నట్టుగా మనసులో మెదులుతోంది.

పిల్లలు ఆడుకుంటున్న బంతి వచ్చి తగల డంతో ఈలోకంలోకి వచ్చాడు రామచంద్ర.

చుట్టూ చీకట్లు కమ్ముకుంటున్నాయి. లేచి కూర్చున్నాడు. అతని దగ్గరగా ఉన్న బంతికోసం నిలబడి ఉన్నారు ఇద్దరు పిల్లలు. కోప్పడతాడని కాబోలు అడగకుండా నిలబడే ఉన్నారు. బంతి చేతిలోకి తీసుకొని వాళ్ళవైపు విసిరాడు. "థాం క్యూ అంకుల్" అంటూ వెళ్ళిపోయారు వాళ్ళు. నవ్వుకున్నాడు రామచంద్ర. 'ఎంత ప్రశాంతమై నది బాల్యం. ఏ చీకూ చింతాలేనిది. ఏ బాధ లూ బరువులూ లేనిది బాల్యమొక్కటే' అను కున్నాడు. 'ఆ పిల్లల ముఖాల్లో ఎంత ప్రసన్నత తాండవిస్తోంది... హాయిగా తనూ అలా ఉండ గలిగితే ఎంత బాగుండును' అని కూడా అను కున్నాడు. తన ఆలోచనలకు తనలోనే నవ్వు కుంటూ పైకి లేస్తూండగా అప్పుడొచ్చింది ఒక ఆలోచన. 'ఒకసారి రత్నమాలను చూసి వస్తే...' అని. అంతే... మరలా కూర్చుండిపోయాడు.

తనకు తోచిన ఆలోచన గురించి తర్జనభర్జ నలు పడ్డాడు. 'ఎంతవరకూ సమంజసమది?' అంటూ సభ్యత గురించి యోచించాడు. 'ఆ సత్యంగాడేమైనా అనుకుంటాడేమో! ఆ రత్న మాల తనని గుర్తుపడుతుందో... లేదో' అంటూ అనుమానపడ్డాడు. 'ఎవరేమనుకున్నా మనసు లోని వ్యధ తీరాలంటే ఒక్కసారి ఆమెను చూడా లి. అంతే!' అనుకున్నాడు. 'చూసి రావడంలో




తప్పేముంది?' అనుకున్నాడు మరోసారి. 'చూడాలి! రేపే వెళ్ళాలి!' నిర్ణయం తీసుకున్నాక మనసుకు కాస్త ఊరటగా అన్పించింది. తేలికపడ్డ మనసుతో పైకి లేచాడు.

అప్పటి వరకూ ఏ మాత్రం కన్పడని పార్కులోని అందాలు ఎప్పుడూ కన్పించనంత గొప్పగా తోచాయి రామచంద్ర కళ్ళకు.

* * *

ఇంట్లోకి అడుగుపెట్టేసరికి ఎదురుగా వచ్చింది సీతాలు గునగున నడుచుకుంటూ. ఆ నడకను... ఆ మనిషిని చూస్తే ఎవరికైనా నవ్వు రాకమానదు. ఏదో మాట అనాలని అన్పించక మానదు. ఆ మాటలు వినీవినీ ఆమె పట్ల విముఖత్వం పెంచుకున్నాడంటే రామచంద్ర... అతన్ని తప్పుపట్టడమూ సరికాదేమో! "ఏంటండీ ఇంత ఆలస్యం అయింది? ఎంత కంగారు పడ్డానో తెలుసా!" ఆదుర్దాగా అడిగింది సీతాలు.

"ఏం కొంపలు మునిగాయని కంగారుపడ్డానికి? బయటకు వెళ్ళినవాళ్ళు ఏదో సమయానికి ఇంటికి రారా?" విసుక్కున్నాడు రామచంద్ర.

ఆ మాటలకి పాపం చిన్నబుచ్చుకుంది సీతాలు.

'నిజంగానే కంగారుపడుంటుంది పిచ్చిది' అనుకున్నాడు చిన్నబోయిన ఆమె ముఖం చూసి. జాలిగా అన్పించింది రామచంద్రకి.

'తనంటే ఎంత ప్రేమో. ఆమెను తను అంతగా ప్రేమించగలుగుతున్నాడా?!' మనసులో అనుకున్నాడు.

'తను మాత్రం ఏం చేయగలదు? లావు తగ్గడానికి చేయని ప్రయత్నం లేదు. ఏ ప్రయత్నమూ ఫలితాన్నివ్వకపోవడం ఆమె తప్పుకాదు గదా'. మనసులో ఏమూలో ఆమెపట్ల ఉన్న అభిమానం అతని వివేకాన్ని తట్టిలేపింది.

'ఆఫీసు నుంచి వస్తూంటే ఎవరో తెల్సిన

వ్యక్తి కన్పించాడు. వాడు వదిలేసరికి ఈ సమయం అయింది' అనునయంగా అన్నాడు రామచంద్ర ఆమె కళ్ళలోకి చూస్తూ.

ఆమాత్రం చాలు ఆమె పొంగిపోవడానికి "కాస్త ఫ్రెషప్ అయి రండి. వేడివేడిగా వడ్డిస్తాను..." అంటూ తువ్వాలు చేతికిచ్చింది. అది అందుకొని బాత్‌రూమ్‌లో దూరాడు రామచంద్ర.

భోజనం ముగించి బెడ్‌రూమ్‌లోకివెళ్తూ "సీతా... చాలా అలసటగా ఉంది. పోయిపడుకుంటాను. డిస్టర్బ్ చేయకండి ఎవరూ. రేపు ఉదయం కొంచెం పనుంది" చెప్పాడు రామచంద్ర. మంచంపైన వాలాడన్నమాటేగాని... కంటిపైకి కునుకు రావడం లేదు. సీతాలంటే పెద్దగా విముఖతేంలేదు. అలాగని ఆమెను అభిమానంగా చూడలేకపోతున్నాడు. ఇద్దరి మధ్యనా పెద్ద అడ్డుగోడలా నిల్చిపోయింది ఆమె భారీకాయపు సమస్య. అది కూడా కాదేమో... నలుగురూ నాలుగు రకాలుగా అంటున్నారన్న భావం అతణ్ణి ఆమె నుంచి దూరంగా జరుపుతోందంటే సబబుగా ఉంటుందేమో!

ఓ ప్రక్క జాలిపడతాడు, మరో ప్రక్క రోషావేశాలతో రోజుల్ని నిస్సారంగా గడిపేస్తాడు. ఆమెను ప్రేమగా దగ్గరకు తీసుకోవాలంటేనే మనసు గోల చేస్తుంది. సీతాలుని ప్రక్కకు త్రోసి రత్నమాల ప్రవేశించింది అతని ఆలోచనల్లో. 'ఎన్నాళ్ళు... ఊహు. ఎన్నేళ్ళయిందో చూసి. ఇప్పుడూ అలానే ఉందా... కాస్త ఒళ్ళు చేసి ఉంటుందేమో! ఆ మాత్రం ఒళ్ళు ఆడదానికి అందాన్నే యిస్తుంది. సీతాలే... మరీ యిదిగా. ఛ!

1896 వరకూ వజ్రాలు భారతదేశంలో మాత్రమే లభించేవట.

అతడలా ఆలోచనల్లో ఉండగానే గదిలోకి వచ్చింది సీతాలు.

నిద్రపోకుండా సీలింగ్ ఫాన్ వంక తదేకంగా చూస్తున్న భర్తని చూసి "అదేమిటండీ మీరింకా నిద్రపోలేదా. ఏమిటాలోచిస్తున్నారు?" అంది.

"అబ్బే... ఏం లేదు" అంటూ అటు తిరిగి పడుకున్నాడు రాని నిద్రనాహ్వానిస్తూ.

* * *

ఉదయం తొమ్మిది గంటలయ్యేసరికల్లా బయటకు వెళ్ళడానికి తయారైపోయాడు రామచంద్ర. వెళ్ళేముందు డ్రెస్సింగ్ టేబుల్ ముందు నిలబడి అద్దంలో తన రూపం చూసుకున్నాడు. 'ఫరవాలేదు. ఫిజిక్ బాగానే వుంది. పెళ్ళయి పదేళ్ళయినా ఏ మార్పు లేదు. అదృష్టం' అనుకున్నాడు. కర్లింగ్ హెయిర్‌లో అక్కడక్కడా ఎక్కడయినా తెల్లజుట్టు పోగులు కనబడుతున్నాయేమోనని వెతికాడు. అవి కనబడకపోవడంతో "హమ్మయ్య" అని ఊపిరి పీల్చుకున్నాడు. ఇన్‌షర్టు ఓమారు సవరించాడు వెనకాముందూను. దువ్వెనతో మరోసారి దువ్వుకున్నాడు. సెంటు స్ప్రే చేసుకున్నాడు. తృప్తిగా తలాడిస్తూ బయటకు నడిచాడు.

స్కూటర్ స్టార్ట్ చేస్తూ సత్యం ఇంటికి ఎలా వెళ్ళాలో ఓసారి గుర్తు చేసుకున్నాడు.

తిన్నగా తీసుకువెళ్ళి సత్యం ఇంటి ముందు ఆపాడు స్కూటర్ని. దిగి స్టాండు వేశాడు.

రావడమంటే వచ్చేసాడు కానీ... ఎలా ముందడుగు వెయ్యాలో అర్థం కావడం లేదు. నెర్వస్‌గా ఉంది. ఎంతో టెన్షన్ ఫీలవుతున్నాడు. తలుపులు తెరుచుకొనేసరికి ఎదురుగా రత్నమాల కనబడుతుంది. ఎలా పలకరించాలి?...

ఏం మాట్లాడాలి? అనుకుంటూ గుమ్మందాకా వెళ్ళాడు. మూసి ఉన్న ద్వారం ప్రక్కనే ఉన్న కాలింగ్ బెల్ స్విచ్ నొక్కాడు చేయి వణుకు తూండగా. లోపల ఏదో పక్షి అరచిన శబ్దం విన్పించింది. లోపల నుంచి ఎవరో వస్తున్నట్టు గా అడుగుల శబ్దం విన్పిస్తోంది.

'కొద్ది సెకన్లలో... రత్నమాల సాక్షాత్కరిస్తుం ది గుమ్మంలో...' అనుకున్నాడు. గుండెలు కొట్టు కుంటున్న సవ్వడి గట్టిగానే విన్పిస్తోంది. బహు శా ఆతురత కావచ్చు. వేగం కూడా పెరిగింది. శరీరం సన్నగా వణుకుతోంది. 'ఎందుకిలా అవుతోంది? ఆమెను చూడబోతున్న ఆనంద మా?...' అనుకున్నాడు.

దృష్టంతా తలుపులపైనే కేంద్రీకరించి నిల బడ్డాడు. తెరుచుకున్న తలుపుల వెనుక కనబడే అందాన్ని ఏమాత్రమూ 'మిస్స'వ కూడదన్నది అతని తలంపు. మెల్లగా తెరుచుకున్నాయి తలు పులు అంతే... ఒక్కసారిగా ఎదురుగా కన్పిం చిన శాల్తీని చూసి నీరసపడిపోయాడు. బి.పి. మిషన్‌లోని పాదరస మట్టం క్రిందకు జారి పోయినట్టు జావగారిపోయాడు. 'తానేం ఊ హించుకొని వచ్చాడూ... ఏ దృశ్యాన్ని చూడా లన్న కోరికతో... ఆత్రుతతో ఎదురుచూసా డో...' అందుకు విరుద్ధంగా కన్పడేసరికి నోట మాట లేకుండా గుమ్మంలో అలానే నిల్చుండి పోయాడు.

"అర్రే... ఎన్నాళ్ళకెన్నాళ్ళకి. రా...రా... రామచంద్రా!" అంటూ ఆప్యాయంగా ఆహ్వా నించాడు సత్యం మిత్రుణ్ణి. భుజం మీద చెయ్యే సి లోపలకు తీసుకువెళ్ళాడు. సోఫాలో కూర్చో పెట్టి అతని ప్రక్కనే కూర్చున్నాడతనూ. "ఊ... చెప్పరా. ఏమిటి విశేషాలు. ఇన్నాళ్ళకి రావా లన్పించిందా నా దగ్గరకు. ఎలా ఉన్నారు నీ

"రిక్షా కావాలా బాబూ?..." ఆశగా అడి గాడు రిక్షావాడు నిరుద్యోగిని.

"అప్పుడే వద్దు... మరి కొన్నాళ్లు చూసా కా తీసికొంటాను". పరధ్యానంగా సమా ధానమిచ్చాడు నిరుద్యోగి.

భార్యాపిల్లలూ..." అభిమానం, నిష్ఠురతలతో నిండిన ప్రశ్నల వర్షం కురిపించాడు సత్యం. ఏవో సమాధానాలు చెప్తున్నా రామచంద్ర దృష్టంతా రత్నమాల ఉందా... లేదా... అన్న దానిమీదే ఉంది. తన ఆశ నిరాశ అవుతుందే మో అనుకున్నాడు మనసులో. "ఏం... తీసు కుంటావ్. కాఫీ... కూల్‌డ్రింక్స్. ఊహూ. నీకు కాఫీ అంటేనే యిష్టం" అని "రత్నా... నా ఫ్రెం డ్ రామచంద్ర వచ్చాడు. మంచికాఫీ తీసు కురా" అంటూ లోపలికి చూస్తూ పిలిచాడు. 'హమ్మయ్య... ఇంట్లోనే ఉందన్నమాట' అను కున్నాడు. సత్యం ఏవో కబుర్లు చెబ్తూనే ఉన్నా డు. అయినా అతడి మాటలేవీ విన్పించడం లేదు రామచంద్రానికి. లోపలి నుంచి రాబోయే రత్నమాలపైనే ఉంది దృష్టంతా. 'సన్నగా... సన్నసన్నగా... విరజాజి పూతీగలా... మరులు గొల్పే మందహాసంతో... మందగమనంతో... తన ఆశదీరా నడచివచ్చే...' ఆమె కోసం ఎదురుచూస్తూ ఉన్నాడు.

అతను ఎదురుచూస్తున్న ఆ క్షణం... రానే వచ్చింది. చేతిలో కాఫీ కప్పుతో... అడుగులో అడుగువేసుకుంటూ... ఆయాసపడుతూ... తన భారీ కాయాన్ని మోసుకుంటూ... గుండ్రాయి లా దొర్లుకుంటూ... అచ్చంగా సీతాలుకి అక్క య్యలా... రత్నమాల వస్తోంది!

ఇంక రామచంద్ర పరిస్థితి చెప్పేదేముంది? మీరే ఊహించుకోండి మరి! ●